క్లుప్తంగా

పీఆర్టీయూ అధ్యక్షుడిగా సుఖాంత్

ఇచ్ఛాపురం రూరల్: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఉపాధ్యాయులు సుఖాంత్ లిమ్మాయి, మాసుపత్రి చంద్రశేఖర్‌లు ఎన్నికయ్యారు. శుక్రవారం ఇచ్ఛాపురంలో నిర్వహించిన ఎన్నికల్లో భైరి అప్పారావు, దానేటి కేశవరావు ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అసోసియేట్ అధ్యక్షునిగా టి.గణపతి, ఉపాధ్యక్షులుగా ఎస్.సత్యనారాయణ, మహిళా ఉపాధ్యక్షులుగా సీహెచ్.శశిబాల, కార్యదర్శులు–2గా డి.శ్యామ్‌కుమార్, కె.రాంబాబు, ఇప్పిలి లత ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా పీస లోహిదాసు, ఎల్.గోవిందరావు, జె.ఫల్గునరావులను ఎన్నుకున్నారు.

పేద కుటుంబానికి చేయూత


నగదు అందిస్తున్న కమిటీ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: బత్సలవానిపేటకు చెందిన చిన్నారి కోట వేదశ్రీ గుండె, ఫిట్స్ సంబంధిత సమస్యలతో బాధపడుతోంది. శస్త్రచికిత్సకు రూ.5 లక్షల వరకు అవసరం కావడంతో తల్లిదండ్రులు కోట లక్ష్మీ, శ్రీకాంత్‌లు దాతల సాయం కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పూడిజగన్నాథపురం గ్రామానికి చెందిన శ్రీ అభయాంజనేయ ఆలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం రూ.51 వేలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఆదినారాయణ, మోహన్, గణపతి, కోదండరావు, వెంటకేష్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం


టీచర్లను సన్మానిస్తున్న గ్రామస్తులు

సోంపేట: బారువ కొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఎం.ధనరాజ్, కె.నీలకంఠం, ఎన్.నరహరి, పి.రవికుమార్‌లను శుక్రవారం గ్రామస్తులు, టీచర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి.రాజేశ్వరరావు, అమర లోకనాథం, వి.అశోక్, హెచ్‌ఎం ఎ.ఆర్.ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి


డాక్టర్ ప్రశాంతిని సన్మానిస్తున్న వైద్యులు

పలాస: అంకితభావంతో పనిచేస్తే తప్పక గుర్తింపు లభిస్తుందని కాశీబుగ్గకు చెందిన ప్రముఖ వైద్యుడు కూన మోహనరావు చెప్పారు. పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసిన గున్న ప్రశాంతి ఉన్నత చదువుల నిమిత్తం ఎండీ రేడియాలజీకి వెళ్తున్న సందర్భంగా శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ సాతుపల్లి హేమసుందర్, మెడికల్ ఆఫీసర్ టి.సునీల్‌కుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ కూన పవన్‌కుమార్, డాక్టర్ అంజలి, హనుమంతు రామ్‌మోహన్ దొర, బోనెల గోపాలరావు పాల్గొన్నారు.

కిడ్నీ ఆస్పత్రికి డబుల్ లైన్ సీసీ రోడ్డు


పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్లతో నిర్మించిన కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల ఆసుపత్రికి 200 మీటర్లు డబుల్ లైన్ సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బి.కృష్ణారావు, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు సనపల సింహాచలం, శిష్టుగోపి, పోతనపల్లి హరి, బమ్మిడి సంతోష్, సురేంద్ర నారాయణ త్యాడి, సోమేష్, మన్మథ, ఆనందరావు, రమణారావు పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీటీసీ పుట్టినరోజు వేడుకలు


కేక్ కట్ చేస్తున్న వసంతరెడ్డి

సంతబొమ్మాళి: హనుమంతునాయుడుపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జీరు బాబురావు, నక్క భీమారావు, బి.మోహన్‌రెడ్డి, పిలక రవికుమార్‌రెడ్డి, రాములమ్మ, పాల మహేష్, మధుసూదనరావు పాల్గొన్నారు.

30 వరకు తపాలా మేళా

టెక్కలి: సబ్ డివిజన్ పరిధిలో ఈ నెల 30 వరకు తపాల పొదుపు ఖాతా మేళా నిర్వహిస్తున్నట్లు టెక్కలి హెడ్ పోస్టల్ కార్యాలయం అధికారి డీవీఎస్ ప్రతాప్, హెడ్ పోస్ట్‌మాస్టర్ ఎన్.భానూజీరావు శుక్రవారం తెలిపారు.


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త సాయిరాజ్



కోటబొమ్మాళి: కొత్తపేట సభలో మాట్లాడుతున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి


కంచిలి: బలియాపుట్టుగ కాలనీలో పల్లెనిద్రలో పాల్గొన్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు యారడి ఆనందరావు

జగనన్నతోనే అభివృద్ధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని వక్తలు పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా సచివాలయాల పరిధిలో శుక్రవారం ప్రగతి బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సభలు ఏర్పాటు చేసి పథకాల వారీగా సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్


టెక్కలి: గ్రామ సచివాలయం-4 పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త వాణి, ఎంపీపీ సరోజనమ్మ, సర్పంచ్ సుజాత


ఇచ్ఛాపురం: ఫకీర్‌పేట సచివాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న పిరియా సాయిరాజ్



సంతబొమ్మాళి: గోవిందపురం సభలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు కిల్లి కృపారాణి


నందిగాం: కాపుతెంబూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


సోంపేట: సోంపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, నాయకులు


కోటబొమ్మాళి: కొత్తపేట సచివాలయంలో ప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి


కవిటి: బెజ్జిపుట్టుగలో అభివృద్ధి కార్యక్రమ పోస్టర్ విడుదల చేస్తున్న పార్టీ కన్వీనర్ కడియాల ప్రకాష్


కాశీబుగ్గ: 24వ వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు


వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవులో పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న పార్టీ నాయకులు, అధికారులు


పలాస: తర్లాకోటలో వై ఏపీ నీడ్స్ జగన్‌లో పాల్గొన్న నాయకులు


నందిగాంలో ఇంటింటా పథకాల లబ్ధి వివరిస్తున్న ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి, జద్యాడ జయరాం

రైతుల సంక్షేమమే ధ్యేయం

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సలహా మండలి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన సమావేశమై పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దక్కత నూకయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నందిగాం శ్యామసుందరరావు అధ్యక్షతన ఏఓ శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.అనంతరం రాయితీపై కట్టెజనుము విత్తనాలు పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపీడీఓ శివప్రసాద్, పశువైద్యాధికారి మన్మథరావు, లట్టిగాం పీఏసీఎస్ అధ్యక్షుడు కురమాన బాలక్రిష్ణారావు, కవిటి వీరన్న పాల్గొన్నారు.


రాయితీపై కట్టె జనుము విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీరామ్మూర్తి

కోటబొమ్మాళి: రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ బి.వి.తిరుమలరావు అన్నారు. కోటబొమ్మాళి మండలపరిషత్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం, నిర్వహణపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో మండల రైతు సలహా కమిటీ అధ్యక్షుడు వెలమల కృష్ణారావు, సీఎస్‌డీటీ కె.రాము, ఏఓ ఎస్.గోవిందరావు, ఉద్యానవనశాఖాధికారి కె.సునీత పాల్గొన్నారు.

పలాస: రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని వ్యవసాయ సలహామండలి బోర్డు చైర్మన్ గొర్లె వేణుగోపాలరావు కోరారు. పలాస మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం సలహా మండలి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కిల్లి పోలారావు, మచ్చ ధనరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, బమ్మిడి దుర్యోధన, ఎస్.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమవ్వాలి

ఇచ్ఛాపురం/కవిటి/కంచిలి: వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు, పోలింగ్‌స్టేషన్ కన్వీనర్లు, కార్యకర్తలంతా ప్రజలతో మమేకమవ్వాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ సూచించారు. శుక్రవారం ఇచ్ఛాపురం, కవిటి, కంచిలిలో వేర్వేరుగా పోలింగ్‌బూత్, జేసీఎస్, మండల కన్వీనర్లు, ముఖ్యనేతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురంలో జరిగిన కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు, పాతిర్ల రాజశేఖర్, నాయకులు కారింగి మోహన్‌రావు పాల్గొన్నారు. కవిటిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నేతలు కడియాల ప్రకాష్, నర్తు నరేంద్రయాదవ్, జల్లు యుగంధర్ పాల్గొన్నారు. కంచిలిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.


కవిటి: పార్టీ శ్రేణులతో మాట్లాడుతున్న సమన్వయకర్త సాయిరాజ్

ట్రస్టు సేవలు అభినందనీయం

కవిటి: విశాఖపట్నానికి చెందిన జుట్టు జగనన్న మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చేపడుతున్న విద్యారంగ సామాజిక సేవలు ప్రశంసనీయమైనవని విశ్రాంత స్టేట్‌బ్యాంక్ మేనేజర్ బెందాళం యోగానంద్, హెచ్‌ఎం బెందాళం మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని 20 ప్రభుత్వ, జెడ్పీ, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యాలయాల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు 239 సెట్ల టెన్త్‌క్లాస్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల సిబ్బంది స్టడీ మెటీరియల్‌ను కవిటి ప్రభుత్వ పాఠశాల నుంచి తీసుకెళ్లవచ్చని ట్రస్టు ప్రతినిధి సింహాచలం తెలిపారు.


టెన్త్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసిన ట్రస్టు ప్రతినిధులు

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం మండల విద్యావనరుల కేంద్రంలో స్టడీ మెటీరియల్స్‌ను ఎంఈఓ కురమాన అప్పారావుకు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యుడు వైశ్యరాజు శశిభూషణరావు, సీఆర్పీలు దేవరాజు, రవికుమార్ పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి రూ.70,200 సాయం

టెక్కలి: స్థానిక ఆదిఆంధ్రావీధికి చెందిన చదువుల రాజు, వసుంధర దంపతుల ఐదేళ్ల కుమార్తె జాస్మితకు మెరుగైన వైద్యం అందించేందుకు పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం ద్వారా పలువురు దాతలు ఆర్థిక సాయం అందజేశారు. జాస్మితకు రెండు కిడ్నీలు దెబ్బతినడంతో మెరుగైన వైద్యం అందజేయాలని వైద్యులు సూచించారు. తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో దాతలను ఆశ్రయించారు. అభయం యువజన సేవా సంఘం ద్వారా దాతలు రూ.60,200 సేకరించగా, శ్రీకాకుళంలో చర్మవ్యాధి నిపుణుడు లింగాల రమేష్ రూ.10వేలు అందజేశారు. ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సేవా సంఘం ప్రతినిధులు డి.శ్రీనివాస్, ఎల్.కామేశ్వరరావు, చల్ల రవి, కె.వేణుగోపాలరావు, ఎన్.సింహాచలం, పి.రమేష్, ధర్మవరపు పూర్ణాచారి, వీరభద్రం, జగదీష్, మున్నా, గోవిందరావు, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.


నగదు అందజేస్తున్న అభయం యువజన సేవా సంఘం సభ్యులు

కళ్లద్దాల పంపిణీ


కళ్లద్దాలతో జింకిభద్ర ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

సోంపేట: జగనన్న ఆరోగ్య సురక్షలో జింకిభద్ర ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ పద్మావతి, ప్రధానోపాధ్యాయులు బి.వేణుగోపాలరావు, వైద్య సహాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: అమలపాడులో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మంజూరైన కళ్లద్దాలను సర్పంచ్ దున్నరత్నం బాలరాజు శుక్రవారం పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.గిరిబాబు, ఢిల్లీరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి గ్రామ సచివాలయం వద్ద 51 మందికి ఉచితంగా కంటి అద్దాలను ఎంపీపీ బోర పుష్ప అందజేశారు.కార్యాక్రమంలో జెట్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యులు పిట్ట హేమలత, ఆశి మంధాకిని, జేసీఎస్ కనీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, పార్టీ కార్యదర్శి రాంపత్ని చిట్టిబాబు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎంకు ఆరు వినతులు


వినతులు వింటున్న డీఎం సీతారామనాయుడు

కాశీబుగ్గ: పలాస ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ రోణంకి సీతారామనాయుడు శుక్రవారం ఉదయం 11 నుంచి 12 వరకు డయల్ యువర్ డీఎం నిర్వహించారు. ఆరు వినతులు స్వీకరించారు.

చాకిపల్లి విద్యార్థి ప్రతిభ

టెక్కలి: విజయవాడలో ఈ నెల 11 నుంచి 13 వరకు జరగనున్న రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ చెస్ పోటీలకు టెక్కలి మండలం చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి రావాడ ప్రదీప్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం.అనూరాధ శుక్రవారం తెలిపారు. విద్యార్థిని పీడీ బి.నారాయణరావు, సిబ్బంది అభినందించారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం

సంతబొమ్మాళి: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. చిన్నతుంగాం సచివాలయం పరిధిలోని తాళ్లవలసలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు వైస్ ఎంపీపీ పి.తులసమ్మ, నక్క చింతామణి, సర్పంచ్ గున్న జానికమ్మ, దువ్వాడ హైందవి, సంపతిరావు రాఘవరావు, తంగి బాబురావు, పంగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


పథకాలను వివరిస్తున్న దువ్వాడ వాణి

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

కంచిలి: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మకరాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం మండలస్థాయి గ్రిగ్స్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, టి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పి.గోవిందరావు ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్ఓ సీహెచ్ వాసుదేవరావు, ఉపాధ్యాయులు సామంజీవరావు, శేషగిరిరావు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన గ్రిగ్స్ పోటీలను ఇన్‌చార్జి హెచ్‌ఎం టి.చిట్టిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘ జాయింట్ సెక్రటరీ తవిటయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్ పద్మలోచన, పైల గజేంద్ర, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు, సీహెచ్ రాంజీ, జె.నారాయణ, ఎన్.నాగరాజు, హరి పాల్గొన్నారు.


మకరాంపురంలో గ్రిగ్స్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

కవిటి: ఇటీవల తీవ్ర అనారోగ్యం బారిన పడిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మొగిలిపురి కృష్ణారావును జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ పూడి లక్ష్మణరావు, కరాపాడు సర్పంచ్ మురపాల లచ్చయ్య, బి.రమణ, తెలుకల ప్రేమానంద్ సాహు పాల్గొన్నారు.

– సోంపేట: ఇస్కలపాలెం గ్రామానికి చెందిన వలంటీర్ వి.యాదవరావు రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో జెడ్పీటీసీ తడక యశోద, పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ బైపల్లి రామారావు పరామర్శించారు.


కృష్ణారావు ఆరోగ్యస్థితి తెలుసుకుంటున్న పిరియా విజయ

పాఠశాలలో దీపావళి వేడుకలు

సోంపేట: స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో శుక్రవారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి విశిష్టతను ప్రధానోపాధ్యాయులు కె.సింహాచలం విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డీన్ వి.నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.


దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

అటల్ టింకరింగ్ ల్యాబ్ పరిశీలన

నందిగాం: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉపయోగపడుతుందని టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు ఎస్.వి.రమణ అన్నారు. నందిగాంలోని అంబేద్కర్ గురుకులంలో ల్యాబ్‌ను జిల్లా సైన్స్ అధికారి ఎస్.కుమారస్వామితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రిన్సిపాల్ బి.దమయంతి, సూపరింటెండెంట్ లక్ష్మీ, పద్మావతి పాల్గొన్నారు.